## ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్సి, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

**96665 56646**





# ప్రజాజ్యోతి

**నిజామాబాద్ కామారెడ్డి**

గురువారం 27-11-2025 | పేజీలు : 5





8లో

## ఇక అంతా ఓటర్ల చేతుల్లోనే..!



9లో

## రామ నామ స్మరణతో మారుమోగిన రావుట్ల గ్రామం



2లో

## 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలి

- 3 రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలి
- సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్



# తాండూర్ నుంచి శబరిమలకు సైకిల్ యాత్ర

నాగిరెడ్డిపేట్,నవంబర్26(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామానికి చెందిన అయ్యప్పస్వామి మాలధారణడు భీమ్‌రెడ్డి,మిసాన్ పల్లి గ్రామానికి గోపాల్ తాండూర్ నుండి శబరిమలకు సైకిల్ యాత్రగా బయలుదేరారు.ఈ సందర్భంగా గ్రామంలోని త్రిలింగేశ్వరా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి యాత్రను ప్రారంభించారు.తాండూర్ నుండి శబరిమల ఎనిమిది వందల కిలోమీటర్లకు సైకిల్ యాత్రగా బయల్దేరనున్నట్లు అయ్యప్ప స్వాములు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు స్వాములకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు దత్తు,తాండూర్ సొసైటీ చైర్మన్ గంగారెడ్డి,మాజీ జడ్పీటీసీ మనోహర్‌రెడ్డి గ్రామస్తులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణనికి భారీ విరాళాలు

గాంధారి, నవంబర్ 26 (ప్రజాజ్యోతి) : గాంధారి మండలంలోని గుర్జాల్ తాండ గ్రామపంచాయతీ పరిధిలో నిర్మాణంలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయానికి బుధవారం స్థానిక దాతలు ఉదారంగా విరాళాలు అందించారు. ఆలయ నిర్మాణ కార్యక్రమంలో భాగంగా గోతి టీకా రామ్ రూ. 51,051, బీడల దేవి సింగ్ రూ. 50,000 విరాళాలను ఆలయ కమిటీ సభ్యులకు స్వయంగా అందించారు.దేవస్థాన అభివృద్ధికి సహకరించిన దాతలందరికీ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులతో గ్రామ అభివృద్ధి మరింత వేగవంతం కావాలని కోరుకుంటూ, గుర్జాల్ తాండ గ్రామ ప్రజలు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ దశరత్ నాయక్, పెల్య సాయిమాల్, గోతి సాయిమాల్, ఆలయ కమిటి సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు సబ్జెక్టు పై పాఠశాల సముదాయ సమావేశం



భిక్కనూరు, నవంబర్ 26 (ప్రజాజ్యోతి) : బిక్కనూరు జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో తెలుగు సబ్జెక్టు పైన పాఠశాల సముదాయ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి బీబీపేట,దోమకొండ, మండలాల చెందిన తెలుగు భాష ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి రాజ గంగారెడ్డి మాట్లాడుతూ.. తెలుగు భాష ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలుగులో రాయడం చదవడం క్షుణ్ణంగా నేర్పించాలని, గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను విద్యార్థులకు సమర్థవంతంగా వినియోగించుకునేటట్లుగా చర్యలు తీసుకోవాలని, విషయ పరిజ్ఞానం, అవగాహన, పుస్తక పఠనం లాంటివి విద్యార్థుల్లో మెరుగుపరిచి మాతృభాషను విద్యార్థులు అనర్గళంగా మాట్లాడే విధంగా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని, ప్రస్తుతం ఆంగ్ల మాధ్యమంలో పాఠ్యాంశాల బోధన జరగడం వల్ల విద్యార్థిని విద్యార్థులు తెలుగులో రాయడానికి చదవడానికి ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి వారికి సరళమైన విధంగా తెలుగు పాఠ్యాంశాలను బోధిస్తూ ఎటువంటి దోషాలు లేకుండా తెలుగు రాయడం, చదవడం పైన ఉపాధ్యాయులు యొక్క దృష్టి సారించాలని పేర్కొన్నారూ. ఈ సమావేశంలో సీఆర్పీ సత్యనారాయణ, మండలాలకు చెందిన 40 మంది తెలుగు భాష ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలి

* 3 రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలి
* సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్

కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 26. (ప్రజాజ్యోతి) : కామారెడ్డి జిల్లా కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని అలాగే రైతులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలను అమలు చేయడానికి తీసుకొచ్చిన ఆర్డినెన్స్ లను రద్దు చేయాలని నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ల కిందికి తీసుకొచ్చి దేశంలో ఉన్న కార్మిక రంగాన్ని కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసేటందుకు ప్రయత్నిస్తుందని ఈ కోడ్లు కార్మిక వర్గానికి సమ్మెకు కనీస వేతన చట్టం మరియు పనిగంటలు గ్రాటివిటీ ఈపీఎఫ్ పీఎఫ్ వంటి హక్కులను రాకుండా నిర్వీర్యం చేస్తుందని కోడ్ (2019) పారిశ్రామిక సంబంధాల మరియు (2020)కోడ్ సామాజిక భద్రత(2020)కోడ్ వృత్తిపరమైన భద్రత ఆరోగ్యం పని పరిస్థితుల కోడ్ (2020) లు 2020లో పార్లమెంట్ ఆమోదించిన చట్టాల అమల్లోకి వస్తున్నాయని కేంద్రం ప్రకటించడాన్ని అన్ని కార్మిక సంఘాలు ప్రజా సంఘాలు ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని వీటిని వెంటనే ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో దేశవ్యాప్తంగా కార్మికుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ముధం అరుణ్ కుమార్ రైతు సంఘం నాయకులు మోహన్ పటేల్ దశరథ్ స్వామి శీను కృష్ణంరాజు గంగారాం సాగర్ ఈశ్వర్ సాయి బాబా తదితరులు పాల్గొన్నారు.

# గుర్తించిన చిరుత చలనం.. భద్రత కోసం హెచ్చరిక బోర్డులు




గాంధారి, నవంబర్ 26 (ప్రజాజ్యోతి) : గాంధారి మండలంలోని సీతయిపల్లి–కంచుమల్ అటవీ ప్రాంతం శివారులో గత కొన్ని రోజులుగా చిరుత సంచారంతో అటవీ శాఖ అప్రమత్తమైంది. పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఫారెస్ట్ రేంజ్ అధికారిణి హేమచందన స్వయంగా పరిశీలించి, స్థానికంగా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. భవానిపేట నుంచి బాన్సువాడకు వెళ్లే ప్రధాన రహదారి ఈ అటవీ ప్రాంతం గుండా వెళ్లడంతో, ఈ మార్గాన్ని వినియోగించే వాహనదారులు, పాదచారులు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. ప్రత్యేకంగా సాయంత్రం 5 గంటల తర్వాత ఈ రహదారిపై ప్రయాణం చేయకుండా ఉండాలని హెచ్చరిస్తూ, చిరుత సంచారం గమనించిన పక్షంలో వెంటనే అటవీ శాఖకు సమాచారం ఇవ్వాలని హేమచందన ప్రజలకు సూచించారు.




## గ్రామాల్లో మొదలైన ఎన్నికల సందడిగ
# నేటి నుండి నామినేషన్ల స్వీకరణ

బిక్కనూరు, నవంబర్ 26 (ప్రజాజ్యోతి) : గ్రామపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడడంతో గ్రామాల్లో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. గ్రామ సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికలకు గురువారం నామినేషన్ల స్వీకరణ మొదలవుతుండగా ఎన్నికల హడావిడి ఊపు అందుకుంది. దీంతో మండలంలోని గ్రామాల్లో గ్రూపుల మీటింగులు, రాజకీయ సమీకరణాలు జోరుగా సాగుతున్నాయి. ఆయా రిజర్వేషన్ల ఆధారంగా ప్రత్యేక అభ్యర్థులను ఖరారు చేయడంలో తలమునకులయ్యారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధపడిన పలువురు తమ తమ వర్గాలను సంప్రదింపులు చేస్తున్నారు. అటు రాజకీయ పార్టీలు వీటితో అభ్యర్థుల సమీకరణలు నేతల సంప్రదింపులతో గ్రామాల్లో రాజకీయ వాడీ వేడి మొదలైంది. రాజకీయ నేతలు, ప్రజాప్రతినిధులు అవినీతితో ప్రజలు విసిగిపోయారు అనడంలో ఇలాంటి సందేహం లేదు. ఈ కారణంగానే గ్రామపంచాయతీ ఎన్నికల పట్ల ప్రజల్లో పెద్ద ఆసక్తి కనిపించడం లేదు నామినేషన్లపై దృష్టి పెట్టారు.



# ఘనంగా రాజ్యాంగా దినోత్సవం

బిబిపేట్ మండల్, ప్రజా జ్యోతి, నవంబర్ 27 : బిబిపేట మండల కేంద్రంలో భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా బీబీపేట్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం రోజున రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగినది. దేశ ప్రజలందరికీ స్వేచ్ఛ ,సమానత్వం, సౌభ్రాత్వాలను,న్యాయం , సామాజిక,ఆర్థిక ,రాజకీయ న్యాయ పరమైన హక్కులను ప్రజలందరికీ సమానంగా అందించాలని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పడం జరిగింది.. ఆయన యొక్క ఆశయ సాధన కోసం విద్యార్థులందరు తూచ తప్పకుండా పాటిస్తూ దేశ అభివృద్ధికై , దేశ సమగ్రతను కాపాడాలని అధ్యాపకులు ఉపన్యసించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులు వెంకటస్వామి ,శ్రీకాంత్, నరేష్, సత్య నారాయణ, రాము, విఠల్ పాల్గొన్నారు.




# భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 26 (ప్రజాజ్యోతి) : బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షత వహించారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ రాజ్యాంగ విలువలు, పౌర హక్కులు, కర్తవ్యాలు, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి రాజ్యాంగ ప్రాముఖ్యతను వివరిస్తూ రాజ్యాంగ పరిరక్షణ, దేశ అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని ఆన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, ప్రజాసేవలో నిబద్ధతతో ఉండాలని సూచించారు. అనంతరం భారత రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ భారత ప్రజలమైన మేము, భారతదేశాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి, పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధనల స్వాతంత్ర్యాన్ని అంతస్తుల్లోనూ, అవకాశాల్లోనూ, సమానత్వాన్ని చేకూర్చడానికి వారందరిలో వ్యక్తిత్వ గౌరవాన్ని, జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి మన ఈ రాజ్యాంగ పరిషత్ లో 1949, నవంబర్ 26వ తేదీన ఎంపిక చేసుకొని, శాసనం గా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నాము. అని అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు . ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మదన్ మోహన్, డిప్యూటి ట్రైనీ కలెక్టర్ రవితేజ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు .



# భర్తను హత్య చేసిన భార్య

*** బాలాజీ నగర్ తండాలో ఘటన**

ఎల్లారెడ్డి,నవంబర్ 26 (ప్రజా జ్యోతి) : హత్య చేసిన ఘటన బుధవారం ఎల్లారెడ్డి మున్సిపాలి పరిధిలోని బాలాజీ నగర్ తండాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ఎల్లారెడ్డి ఎస్ఐ బొజ్జ మహేష్ తెలిపిన వివరాల ప్రకారం బాలాజీ నగర్ తాండకు చెందిన రత్నావత్ తుకారాం (36) అతని భార్య మీనతో 16 ఏళ్ల క్రితం వివాహమైంది. ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. అతని భార్య మీనను తుకారం వేధింపులకు గురి చేస్తుండే వాడని, గతంలో తాండ పెద్దలతో పంచాయతీ కూడా జరిగినట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో భార్య మీనా ఆగ్రానికి లోనై మంగళవారం రాత్రి రత్నావత్ తుకారాం నిద్రలో ఉండగా మెత్తతో ముఖం నొక్కి హతమార్చిందన్నారు. కుటుంబ కలహాలు భర్త వేధింపులు కారణంగా తీవ్ర మనోవేదనకు గురైన భర్తను హత్య చేసినట్లు బంధువుల సమక్షంలో మీన ఒప్పుకుంది. అనంతరం అక్కడ నుంచి పారిపోయిన అమ్మిన పోలీసులు అదుపులోకి తీసుకున్నారు మృతుడి



అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎల్లాడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కార్యక్రమంలో ఎస్సైలు బొజ్జ మహేష్, సుబ్రహ్మణ్య చారి కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా సిద్ధి శ్రీధర్

ఎల్లారెడ్డి, నవంబర్ 26 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా సిద్ధిశ్రీధర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి దిగంబర్ తెలిపారు అధ్యక్ష పదవికి సిద్ధి శ్రీధర్ ,ముత్యపు కిరణ్ ఇద్దరు నామినేషన్లు వేయగా ముత్యపు కిరణ్ నామినేషన్ విత్ డ్రా చేసుకోవడంతో సిద్ధి శ్రీధర్ ను



ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీధర్ను ఆర్య వైశ్య సంఘం సభ్యులు, జిల్లా అధ్యక్షులు కంచర్ల బాలగేషన్ ,జిల్లా కార్యదర్శి ముత్యపు సుదర్శన్ తదితరులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## ఎల్లారెడ్డి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా సిద్ధి శ్రీధర్

ఎల్లారెడ్డి, నవంబర్ 26 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా సిద్ధిశ్రీధర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి దిగంబర్ తెలిపారు అధ్యక్ష పదవికి సిద్ది శ్రీధర్ ,ముత్యపు కిరణ్ ఇద్దరు నామినేషన్లు వేయగా ముత్యపు కిరణ్ నామినేషన్ విత్ డ్రా చేసుకోవడంతో సిద్ధి శ్రీధర్ ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీధర్ను ఆర్య వైశ్య సంఘం సభ్యులు, జిల్లా అధ్యక్షులు కంచర్ల బాలగేషన్ ,జిల్లా కార్యదర్శి ముత్యపు సుదర్శన్ తదితరులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## నేడు మండలానికి జాగృతి అధ్యక్షురాలు కవిత రాక...



నాగిరెడ్డిపేట్, నవంబర్ 26 (ప్రజా జ్యోతి) : నాగిరెడ్డిపేట్ మండలానికి నేడు జాగృతి అధ్యక్షురాలు కవిత రానున్నట్లు మండల జాగృతి నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాగిరెడ్డిపేట్ మండలంలో ముంపు రైతులతో సమావేశం నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు.కావున జాగృతి నాయకులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ కోరారు.

## నామినేషన్లకు ఆరు ప్రత్యేక కేంద్రాలు



రాజంపేట, నవంబర్ 26 (ప్రజా జ్యోతి) : సర్పంచ్ మరియు వార్డు సభ్యుల ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కోసం రాజంపేట మండలంలో పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపీడీవో బాలకృష్ణ తెలిపారు. బుధవారం మీడియాలో మాట్లాడిన ఆయన, మండల పరిధిలో మొత్తం ఆరు ప్రత్యేక నామినేషన్ కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. గ్రామాల వారీగా అధికారులు నియమించబడి, నామినేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.

# నామినేషన్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

*** జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 26. (ప్రజాజ్యోతి) : జిల్లాలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో నామినేషన్ ప్రక్రియ ను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అన్నారు. బుధవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా తహసీల్దార్లు, ఎంపీడీవో, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ పంచాయితీ ఎన్నికల లో భాగంగా నేటి నుండి నామినేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు సమర్పించిన పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి క్షుణ్ణంగా పరిశీలించాలని, నిర్ణీత గడువు దాటిన తర్వాత వచ్చే నామినేషన్లను తీసుకోకూడదని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్లు పరిశీలించి అర్హులు, అనర్హుల జాబితాలో పూర్తి వివరాలతో రూపొందించాలని, ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా నూతన బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాలని తెలిపారు. ఎన్నికల గుర్తుల కేటాయింపులు జాగ్రత్త వహించాలని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అభ్యర్థులు సమర్పించే అఫిడవిట్ తయారీలో నాన్ జ్యుడీషియల్ స్టాంప్ పేపర్ 50 రూపాయల కంటే తక్కువగా ఉండకూడదని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు అవసరమైన సామాగ్రి జిల్లాలో అందుబాటులో ఉందని వినియోగించుకోవాలని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. నామినేషన్ల పరిశీలన, ఓట్ల లెక్కింపు అంశాలలో జాగ్రత్తగా వ్యవహరించాలని, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ కు అనుగుణంగా అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని సూచించారు. నామినేషన్ స్వీకరణ కేంద్రాల్లో అవసరమైన సిబ్బంది, భద్రతా చర్యలు, ఎన్నికల సామగ్రి, సీసీ కెమెరా పర్యవేక్షణ తదితర అంశాలను ముందుగానే ఖరారు చేసి ఏ అవాంతరం లేకుండా విధులు నిర్వహించాలంటూ కలెక్టర్ సూచించారు. అభ్యర్థుల రద్దీ పెరగకుండా, పారదర్శకంగా నామినేషన్ ప్రక్రియ సాగేందుకు ప్రత్యేక మార్గదర్శకాలు పాటించాలని కూడా ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామ పంచాయతీల ప్రత్యక్ష ఎన్నిక జరిగే పదవులకు పోటీ చేయు అభ్యర్థులు ఖర్చు ఎన్ని కల గరిష్ట ఖర్చు పై పరిమితులను, 2011 జనాభా లెక్కల ప్రకారం 5000, అంతకుమించి జనాభా గల గ్రామ పంచాయతీ, సర్పంచ్ పోటీ చేయు అభ్యర్థులు చేయదగిన ఎన్నికల వ్యయం గరిష్ఠ పరిమితి 2,50,000 2011 జనాభా లెక్కల ప్రకారం 5000 కంటే తక్కువ జనాభా గల గ్రామ పంచాయతీ, సర్పంచ్ 1,50,0000 2011 జనాభా లెక్కల ప్రకారం 5000 మరియు అంతకుమించి జనాభా గల గ్రామ పంచాయతీ, వార్డు సభ్యుడు 50,000, 2011 జనాభా లెక్కల ప్రకారం 5,000 కంటే తక్కువ జనాభా గల గ్రామ పంచాయతీ, వార్డు సభ్యుడు 30,000 ఈ సందర్భంగా నామినేషన్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని ఆన్నారు.




# రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత

కామారెడ్డి ప్రతినిధి, నవంబర్ 26 (ప్రజాజ్యోతి) : రాజ్యాంగ పరిరక్షణ మన అందరి బాధ్యత అని జిల్లా న్యాయ సేవ కార్యదర్శి నాగరాణి అన్నారు. బుధవారం తెలంగాణ యూనివర్సిటీ దక్షిణ ప్రాంగణంలో రాజనీతి శాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో 11 వ రాజ్యాంగ దినోత్సవాన్ని సెమినార్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవ కార్యదర్శి మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ దార్శనిక దృష్టితో భారత రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. రాజ్యాంగ విలువలను పరిరక్షించాల్సిన బాధ్యత భావిభారత పౌరులుగా మనందరిపై ఉందని ఆమె తెలిపారు. రాజ్యాంగ అవగాహన కొరకు నిర్వహించిన పోటీ పరీక్షలో గెలుపొందిన విద్యార్థులకు ఆమె చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ చేసారు. ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగం భారతదేశ రాజ్యాంగం అని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ గౌడ్ అన్నారు. విద్య ద్వారానే రాజ్యాంగ విలువ పెంపొందుతుందని డాక్టర్ అంజయ్య బందెల విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డా. సల్ల ఇంద్రకరణ్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, కిషన్, ప్రొఫెసర్ కనకయ్య, డా. మోహన్ బాబు, డా. హరిత, డా. లలిత, డా. నాగరాజు, డా. ప్రతిజ్ఞ, డా. నారాయణ, వైశాలి, డా.పోతన, డా. శ్రీను కేతవత్, డా. ఆఫ్రిన్ బేగం, వెంకట్ రెడ్డి, డా మహిపాల్ యాదవ్, డా. సునీల్ కుమార్, శ్రీకాంత్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# వైభవంగా గుమస్తా కాలనీలో సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణ మహోత్సవం

కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 26. (ప్రజాజ్యోతి) : కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీ కాలభైరవ, శ్రీ ఆంజనేయ స్వామి గుమస్తా కాలానిలో గల ఆలయంలో శ్రీవల్లి, దేవసేనా సమేత సుబ్రహ్మణ్యం కళ్యాణ మహోత్సవం వేద పండితులు బ్రహ్మశ్రీ గంగవరం ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో ఎంతో అత్యంత వైభవంగా పెండ్లి కావలసిన యువతి యువకులు, సంతానం కావాల్సిన వారు పూజలో పూజలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వేద పండితులు బ్రహ్మశ్రీ గంగవరం ఆంజనేయ శర్మ మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంలోని గుమస్తా కాలనీలో గల శ్రీ కాలభైరవ స్వామి, శ్రీఆంజనేయ స్వామి ఆలయంలో పెళ్లి కానీ యువతి యువకుల కొరకు ప్రత్యేక పూజలు సుబ్రహ్మణ్య కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ పూజలో పాల్గొన్న భక్తులు సంవత్సరంలోపు పెళ్లి కానీ యువతి యువకులకు పెళ్లి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మద్దెల వెంకటేశం, ప్రధాన కార్యదర్శి చిలప్రకాష్, కోశాధికారి భూషణ రాజశేఖర్, పైడి ఆంజనేయులు, కొక్కొండ బాలప్రసాద్, నంగునూరి సందీప్, బుద్ధ రాజు, గైరా బోయిన సతీష్, రాజవరపు గురుమూర్తి, బచ్చు లింగం, క్యాదరి గణేష్, మోటూరి బైరయ్య కాలనీ మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# వేడెక్కిన రాజకీయం — సర్పంచ్, వార్డు ఎన్నికలకు అభ్యర్థుల పరుగు

రాజంపేట, నవంబర్ 26 (ప్రజా జ్యోతి) : సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల షెడ్యూల్ విడుదలతో రాజంపేట మండల కేంద్రం మాత్రమే కాకుండా పరిసర గ్రామాలన్నీ రాజకీయ వేడి వాతావరణంలో మునిగిపోయాయి. అర్హతగల అభ్యర్థులు తమ ధ్రువపత్రాలు, అవసరమైన పత్రాలను సమకూర్చుకునే పనిలో తీవ్రంగా నిమగ్నమయ్యారు. ఇతర వైపు ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు ప్రజల్లో మంచి పలుకుబడి, సేవాభావం, విశ్వసనీయత కలిగిన గెలుపు గుర్రాల కోసం వేట ప్రారంభించారు. రాజకీయాలకతీతంగా ప్రజాసేవ చేస్తున్న నాయకులను ముందుకు తీసుకురావడంపై ఎక్కువ దృష్టి పెట్టడం గమనార్హం. త్వరలోనే అభ్యర్థుల తుది ఎంపికపై స్పష్టత వచ్చే అవకాశముంది.

# ప్రతి పౌరుడు ఎన్నికల కోడ్ ను పాటించాలి

- **ప్రతి పౌరుడు స్వేచ్ఛగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి.**

* **జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర**



కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 26. (ప్రజాజ్యోతి) : పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, జిల్లాకు సరిహద్దుగా ఉన్న ఇతర రాష్ట్రాల వద్ద రెండు అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టులు ఏర్పాటు అదేవిధంగా, జిల్లాలో మూడు అంతర్‌జిల్లా చెక్‌పోస్టులు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. నిషేదిత వస్తువులు అక్రమ మద్యం, నాటు సారా, డబ్బు, అక్రమ రవాణా జరగకుండా ముమ్మరంగా తనిఖీలు లౌడ్ స్పీకర్స్ ను ముందస్తు అనుమతితో మీటింగ్స్ మరియు రోడ్ షో లలో మాత్రమే వాడాలి. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్న గ్రామాల్లో ప్రత్యేకమైన భద్రతా చర్యలు తీసుకొని బడును. గత ఎన్నికలలో కేసుల్లో ఉన్న నెరస్థులను ముందస్తుగా బైండోవర్ చేయడం, సమస్యలు సృష్ఠించే ట్రబుల్ మాంగర్స్ ను, రౌడీలను, కేడిలను, సస్పెక్ట్ లను ముందస్తు బైండోవర్ చేయడం జరిగింది. జిల్లాలో ఉన్న ఆయుధాలను ముందస్తుగా స్వాధీనం చేసుకోవడం జరిగింది. సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా ఉంచాం, తప్పుడు సమాచారం, రెచ్చగొట్టే విధంగా, అవమానపరిచే విధంగా రూమర్స్ సృష్టించడం లాంటివి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తే సంభందిత వ్యక్తులు, వాట్సప్ అడ్మిన్ లపై చట్టపరమైన చర్యలు తప్పవు. నామినేషన్ సెంటర్స్ లోకి ముగ్గురిని మాత్రమే అనుమతించబడును (ఒకరు అభ్యర్థి మిగితా ఇద్దరు బలపరిచేవారు) ప్రజల శాంతి భద్రతకు భంగం కలిగించే ఎలాంటి చర్యలు తీసుకోరాదు. ఎన్నికల ప్రచారంలో అశ్లీల, అసత్య, విద్వేషపూరిత వ్యాఖ్యలు చేయరాదు. నగదు, మద్యం, బహుమతులు పంపిణీ చేయడం చట్టవిరుద్ధం. అనుమతి లేకుండా ర్యాలీలు, సభలు నిర్వహించరాదు. సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

ఎన్నికల సమయంలో ఎన్నికల కేసులు నమోదైతే భవిష్యత్తులో ఇబ్బందులు వస్తాయి. కులాలు , మతాలు , భాషల మధ్య విభేదాలు సృష్టించే కార్యక్రమాలు చేయరాదు. ఎవరైనా చేస్తున్న అందులో పాల్గోనరాదు. ప్రస్తుతం నెలకొన్న విభేదాలను పెద్దవిగా చేయరాదు. పరస్పర ద్వేష భావాన్ని సృష్టించరాదు. జాతి, కులం , మతం ప్రాంతం పేరు చెప్పి ఓట్లు వేయమని అడగరాదు. దేవాలయం, మసీదు, చర్చి వంటి ప్రార్థనా మందిరాలలో ఎన్నికల ప్రచారం చేయరాదు. అవతలి వారి వ్యక్తి గత విషయాలను గాని ఋజువులు లేని ఆరోపణలు గారి చేయరాదు.

- CANDIDATES ఇండ్ల ముందు ఎలాంటి పికేటింగ్, ప్రదర్శనలు, ధర్నాలు చేయరాదు.
- ప్రైవేటు బిల్డింగు లు , స్థలాల్లో ఓనర్ అనుమతి లేకుండా జండాలను, నోటీసులను , పోస్టర్లను ,వాల్ రైటింగ్స్ , స్లొగన్స్ రాయరాదు.
- ఇంకొకరు రాసినవి తుడుపరాదు/పాడు చేయరాదు.



# కుల సంఘాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తా

* **ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి**

రాజంపేట నవంబర్ 26 (ప్రజా జ్యోతి) : కుల సంఘాల అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి తెలిపారు. బుధవారం రాజంపేట మండలంలోని పొందుర్తి గ్రామంలో మాదిగ కుల సంఘ సభ్యుల ఆహ్వానం మేరకు నిర్వహించిన కళ్యాణ మండపం భూమి పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం కుమ్మరి కుల సంఘ భవన నిర్మాణానికి కూడా భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు మరియు రెండో విడతలో ఇచ్చిన హామీల ప్రకారం కుల సంఘాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తున్నానని ఎమ్మెల్యే చెప్పారు. గతంలో కుల సంఘాలకు ఇచ్చిన భరోసాలను తన సొంత నిధులతో పూర్తి చేసినట్లు గుర్తు చేశారు. రెండో విడతలో ఇచ్చిన హామీలను కూడా వ్యక్తిగత నిధులతో ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నానని వెల్లడించారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తానని పేర్కొన్నారు. తరువాత కుల సంఘాల సభ్యులు ఎమ్మెల్యేకు జ్ఞాపికలు అందించి, శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు రమేష్, మండల నాయకులు, బూత్ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, కుల సంఘాల సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## పంచాయతీ రాజ్ సంఘటన్ రాష్ట్ర క్యాంప్




రామారెడ్డి నవంబర్ 26 (ప్రజా జ్యోతి) : హైదరాబాదులో రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ రాష్ట్ర క్యాంప్ నిర్వహించడం జరిగింది 24, 25, ఈ తేదీల్లో ప్రతి జిల్లా నుండి 6 చొప్పున పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి సోమవారం ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ప్రారంభించడం జరిగింది. మంగళవారం 25వ తేదీ న ఆల్ ఇండియా రాజీవ్ గాంధీ పంచాయతీ సంఘటన కన్వీనర్ సునీల్ కనుగొలి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. రాష్ట్ర రాజీవ్ గాంధీ పంచాయతీ సంఘటన కన్వీనర్ రాజమల్లు సిద్దేశ్వర తెలంగాణ ఇంచార్జ్ సుభాష్ సౌత్ ఇండియా ఇన్చార్జ్ కిరణ్, కార్యక్రమం లో పాల్గొన్న వివిధ జిల్లాల నుండి వచ్చిన కన్వీనర్లు మాజీ సర్పంచులు మాజీ జడ్పిటిసిలు మాజీ ఎంపీటీసీలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.కామారెడ్డి జిల్లా నుండి రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన కన్వీనర్ గీరెడ్డి మహేందర్ రెడ్డి, రామారెడ్డి మండల మాజీ జెడ్పిటిసి నా రెడ్డి మోహన్ రెడ్డి నైసీలాల్ రాజు, శ్రీకాంత్, పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా ప్రజలు మమేకమైతుందో వివరించడం జరిగింది.

## సూపర్వైజర్ ప్రభాకర్ మహేశ్వరి ఆయిల్ మిల్
# యజమాన్యంకు ఎలాంటి విభేదాలు లేవు





బిక్కనూరు మండలం, నవంబర్ 26, ప్రజా జ్యోతి : మహేశ్వరి ఆయిల్ మిల్‌లో పనిచేస్తున్న సూపర్వైజర్ ప్రభాకర్ గారిపై ఇటీవల కొన్ని వర్గాల ద్వారా ప్రచారం అవుతున్న విభేదాలు ఉన్నాయని చెప్పే వదంతులు పూర్తిగా అబద్ధమని సంబంధిత వ్యక్తులు స్పష్టం చేశారు. ప్రభాకర్ స్వయంగా తెలిపినట్లుగా, మహేశ్వరి ఆయిల్ మిల్‌లో సిబ్బంది మధ్య ఎలాంటి విభేదాలు, అంతర్గత సమస్యలు లేదా వివాదాలు లేవు. మిల్ నిర్వహణ సజావుగా కొనసాగుతుండగా, సమాజంలో తప్పుడు ప్రచారంతో అపోహలు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని గుర్తించారు.ప్రజలకు, పాఠకులకు తెలియజేయదలచినది ఏమనగా సోషల్ మీడియాలో వచ్చిన ప్రతి వార్తను నమ్మకండి. ధృవీకరణ లేకుండా ప్రచారం చేసే తప్పుడు సమాచారాన్ని పంచొద్దు. సత్యం, నిజం ఆధారంగా మాత్రమే విషయాలను అర్థం చేసుకోవాలి. మహేశ్వరి ఆయిల్ మిల్ యాజమాన్యం, సిబ్బంది, స్థానిక ప్రజలు — అందరూ ఒకటిగా మాట్లాడుతూ 'మా మధ్య ఎటువంటి విభేదాలు లేవు, పనులు యథావిధిగా జరుగుతున్నాయి' అని స్పష్టం చేస్తున్నారు



## పాఠశాలల సముదాయాల సమావేశం

రామారెడ్డి, నవంబర్ 26 (ప్రజా జ్యోతి) : రామారెడ్డి మండలంలో పాఠశాలల సముదాయాల సమావేశం లో ఎంఇఓ ఆనంద్ రావు మాట్లాడుతూ ఎస్ఎస్సి పిల్లలను పబ్లిక్ పరీక్షలకు సంసిద్ధం చేయాలన్నారు. వచ్చే నెలలో సిలబస్ పూర్తిచేసి , ప్రిపేర్ చేయాలని అన్నారు. అలాగే డా.షకీల్ జడ్పీహెచ్ఎస్ పోసానిపేట్ పిహెచ్ డి పూర్తి చేసుకున్న సందర్భం గా రామారెడ్డి మండల విద్యాధికారి ఆనంద్ రావు సమక్షంలో జరిగిన హిందీ కాంప్లెక్స్ మీటింగ్ లో సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో రామారెడ్డి, పాల్వంచ, మాచారెడ్డి, ఉన్నత పాఠశాలల హిందీ ఉపాధ్యాయులు సీఆర్పీలు పాల్గొన్నారు.



## తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో
# కళా బృందం పదర్శన

నాగిరెడ్డిపేట్ ,నవంబర్26(ప్రజా జ్యోతి): కామారెడ్డి జిల్లా కలెక్టర్ మరియు డిపిఆర్ఓ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారథి కామారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో కళాబృందం ప్రదర్శించి ప్రజలకు అవగాహనా కల్పించారు.ఈ సందర్భంగా గ్రామాల్లో మాదక ద్రవ్యాలు అలవర్చుకుని యువత పెడదారిన పడుతున్నారని,సన్మార్గంలో నడిచేలా తల్లితండ్రులు చూడాలని,వాహనాలు నడిపే వ్యక్తులు ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించకూడదని,రోడ్డు భద్రత నియమాలు పాటించాలని,పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ప్లాస్టిక్ వస్తువులు నివారించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు ఆకుల మహేందర్,పోశెట్టి, రాంచంద్రం,లక్ష్మి నారాయణ,నరేష్, నాగరాజు, సవిత, శిల్ప, లతా, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ స్టేషన్ల ఏర్పాట్లు పర్యవేక్షించిన ఎంపీడీవో

కమ్మర్ పల్లి, నవంబర్ 26, ప్రజా జ్యోతి : కమ్మర్‌పల్లి మండలము లో స్థానిక సంస్థల ఎన్నికల భాగంగా ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్ బుధవారం గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి పలు గ్రామాల్లో ఏర్పాటుచేసిన పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. కోనాపూర్, కేసి తండా, గ్రామపంచాయతీల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఒక్కొక్కటిగా సందర్శించి,అక్కడి సౌకర్యాలను పరిశీలించరు. అధికారులు ఎన్నికల నిబంధనలను అనుసరిస్తూ,ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను సమయానుకూలంగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించరు.అయన వెంట, గ్రామాల కార్యదర్శిలు ఉన్నారు.



# మధ్యవర్తిత్వ గొడవ మధ్య యువతి ఉరేసుకుని మృతి

**రాజంపేటలో విషాద ఘటన**



రాజంపేట నవంబర్ 26 (ప్రజా జ్యోతి): రాజంపేట మండలం చిన్న మల్లారెడ్డికి చెందిన బుధవారం బాణాల రాజమణి w/o లేట్ గంగాధర్ రాజంపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తన కుమార్తె మేకల లాస్య (w/o నవీన్) కు ఆరు సంవత్సరాల క్రితం రాజంపేట గ్రామానికి చెందిన మేకల నవీన్‌తో వివాహం జరిగింది. వారిద్దరికీ కౌశిక్ వర్ధన్ అనే నలుగురు సంవత్సరాల కుమారుడు ఉన్నాడు. ఫిర్యాదుదారు తెలిపిన ప్రకారం, గత వారం రోజులుగా ఆమె తన కుమార్తె ఇంటి వద్దే ఉంటోంది. నిన్న (25.11.2025) సాయంత్రం ఐదు గంటల సమయంలో లాస్య నవీన్ దంపతుల మధ్య సంసార విషయాలపై గొడవ చోటుచేసుకుంది. ఈ గొడవను మనసులో పెట్టుకున్న లాస్య క్షణికావేశంలో తన బెడ్‌రూంలో ఉన్న దూలానికి చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటనపై రాజంపేట ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



# భారత రాజ్యాంగం ప్రాథమిక హక్కులు మరియు విధుల గురించి ప్రతి విద్యార్థి తెలుసుకోవాలి

:కమ్మరిపల్లి ఎంపీడీవో రాజ శ్రీనివాస్




కమ్మర్ పల్లి, నవంబర్ 26, ప్రజా జ్యోతి: భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు మరియు విధుల గురించి ప్రతి విద్యార్థి తెలుసుకొని ప్రవర్తించాలని కమ్మర్పల్లి మండలం అభివృద్ధి అధికారి చింత రాజ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం కోనాపూర్ గ్రామ ఉన్నత పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల చే రాజ్యాంగ ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రాథమిక హక్కులు మరియు విధులు ఒకదానికొకటి విడదీయరానివని, ఒకదానిపై మరొకటి ఆధారపడి ఉంటాయని, హక్కులు పౌరుల స్వేచ్ఛ మరియు అభివృద్ధికి తోడ్పడితే, విధులు సమాజం పట్ల బాధ్యతను తెలియజేస్తాయని తెలిపారు. పాఠశాల దశలో విద్యార్థులు రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించుకుంటే భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడతారని తెలిపారు. పౌరులు తమ విధుల నిర్లక్ష్యం చేస్తే సమాజంలో అరాచకం మరియు అస్థిరత్వం ఏర్పడే ప్రమాదం ఉందని, వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంప్రసాద్, ఎంపీవో సదాశివ్, కోనాపూర్ పంచాయతీ సెక్రెటరీ నవీన్, ఉపాధ్యాయులు ధర్మేందర్, అరవింద్, గీత, హైమవతి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# ఇక అంతా ఓటర్ల చేతుల్లోనే..!

**ఆర్. రామ్మూర్తి MA**



రామారెడ్డి నవంబర్ 26 (ప్రజా జ్యోతి): నేను నా దేశ ప్రజలకు కత్తి చేతికి ఇవ్వలేదు.ఓటుహక్కు ఆయుధంగా ఇచ్చాను.పోరాడి రాజులవుతారో ..! అమ్ముకుని బానిసలవుతారో అది వారిచేతుల్లోనే ఉంది." అని ఏనాడో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెలవిచ్చారు.అలాగే "గుడ్లగూబ పగలు చూడలేదు... కాకి రాత్రి చూడలేదు.. ఓటును అమ్ముకునే ప్రజలు ప్రగతిని,ప్రజాస్వామ్యాన్ని చూడలేరని" అబ్దుల్ కలాం చెప్పారు."ఈ ఎన్నికలు తో ఎన్నిక కావడాన్ని ప్రజాస్వామ్య బద్ధంగా అంటారని అబ్రహాం లింకన్ ఏనాడో సెలవిచ్చారు.".ప్రజాస్వామిక దేశమైన మనదేశంలో అన్నిరాష్ట్రాలు భారత రాజ్యాంగాన్ని అమలుపరుస్తూ, దానను సారంగా నడుసుకుంటూ జీవితాలను కొనసాగిస్తున్నారు. అందులో భాగాంగాన్నే మనదేశంలో కూడా వంశాను క్రమ పాలన నుంచి ప్రజాస్వామ్య పాలనకువచ్చామని అనుకుంటున్నాము.రాష్ట్ర అభివృద్ధి అనేది..అక్కడ వుండే పాలకులమీద ఆధారపడిఉన్నదన్నది అందరికీతెలిసిందే.పాలకులు ఎన్నికకాబడాలంటే అది ఓటరుచేతుల్లో ఉంటుంది. ఇదికూడా మీకు తెలిసిందే.అంటే ఒకమంచివ్యక్తిని ఎన్నుకోవాలంటే ఓటరుయొక్క పాత్ర ఏ మేరలో ఉంటుందో అవగతమవుతుంది. అలాంటి సమయంలో ఓటరు ఎంతో జాగ్రత్తగా వ్యవహరించి,మంచి వ్యక్తిని ఎన్నుకొని, మంచి వ్యక్తిత్వం ఉన్న స్వభావం కలిగిన వ్యక్తిని అసెంబ్లీకి పంపడానికి పూనుకోవాలి. కానీ ఓటుహక్కును దుర్వినియోగ పరుచుకోవద్దు.ఓటుహక్కు అనేది భారతీయులకు భారతరాజ్యాంగం ఇచ్చిన గొప్ప ఆయుధం.కావున దానిని సమాజాభివృద్ధికై ఉపయోగించాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది.ఇక్కడ ఆశ్చర్యకర విషయం ఏమిటంటే గ్రామీణ సమాజాల్లో వుండే ఓటర్లకు ప్రజాస్వామిక విధానపట్ల సరైన అవగాహనలేక,తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు. అంటే ఒకకారణం ఉంటుంది. కానీ నగరాలలో ఎంతో అక్షరాస్యత కలిగిఉండి రాజ్యాంగంపట్ల, ప్రజాస్వామిక విధానంపట్ల, ఓటుయొక్క ప్రాధాన్యత గురించి అవగాహన ఉండి,వారే తమ ఓటుహక్కును వినియోగించుకోకుండా,పాలకులను ఎన్నుకోకపోవడం దేనికి నిదర్శనమో అర్థంకాని పరిస్థితి.వివిధ రాజకీయ పార్టీలు తమ ప్రచారంలో భాగంగా ఒకరి పైమరొకరు విమర్శించుకుంటూ,ఒకరిపై మరొకరుబురదచల్లుకుంటూ



అమలుకాని హామీలను ఇచ్చుకుంటూ,సినిమాడైలాగుల మేరలో పంచులు విసురుకుంటూ, పేద ప్రజలకు ఎన్నో వాగ్దానాలను ఇస్తారు. పలు నియోజకవర్గాలలో వివిధ రాజకీయపార్టీలపక్షాన నాయకులు పోటీలో నిలబడితే, మరికొంతమంది స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు. ఇలాంటి సందర్భంలో ఒకమంచివ్యక్తిని ఎన్నుకోవడంలో ఓటరు యొక్క ప్రాధాన్యత ఎంతుందో తెలియకనే తెలుస్తుంది. ఈ సమయంలో ఓటరు మహాశయులు ఆలోచించి సక్రమమైన ప్రభుత్వాన్ని ఎన్నుకోకపోతే మరో ఐదేళ్ళు అభివృద్ధికి ఆమడదూరంలో భవితవ్యం ఉండక తప్పదు. ప్రస్తుతం తెలంగాణరాష్ట్రంలో 2025 లో ఎన్నికలు జరగబోతున్నాయి. ఇప్పటికే ఎన్నికలకమిషన్ జరగబోవు ఎన్నికలకు అన్నిరకాల ఏర్పాట్లను పూర్తిచేసి, విధినిర్వహణలో ఉన్న సిబ్బందితో పోస్టల్ బ్యాలెట్ కార్యక్రమాన్ని ముగించుకొని,ఎన్నికల ప్రక్రియను సజావుగా విజయవంతం చేయడానికి నిబంధనమైపోయింది. ఇక చివరిగా మిగిలింది రాష్ట్ర భవిష్యత్తును అభివృద్ధిదశలోకి తీసుకుపోయే నాయకులను ఎన్నుకునే ఓటర్ల చేతుల్లోనే మిగిలిఉన్నది. గత రెండుమూడు మాసాల నుండి రాష్ట్రంలోనే అన్ని రాజకీయపార్టీలలో ఉన్న నాయకులు స్వంత తమపరిధిలో ప్రచారపర్వం కొనసాగించి,చివరి అంకంకోసం నిమగ్నమైపోయారు.ఈ ప్రచారాలలో ఎన్నో ఆసక్తికర విషయాలు,సంఘటనలు చోటుచేసుకోవడం ఒక్కెత్తైతే,వివిధ న్యూస్ చానల్స్ లలో నిర్వహించే చర్చకార్యక్రమాలలో రాజకీయవిశ్లేషకులు,మేధావులు, రాజకీయవేత్త లు ఇచ్చిన సమాచారం సైతం రాష్ట్రప్రజలను ఆలోచింపజేసిందనడంలో నిజంలేకపోలేదు.ఇంకా ఆసక్తికరమైన విషయం ఏమిటంటే పార్టీలో నిర్వహించిన సర్వేలు మినహాయిస్తే,వివిధ సంస్థలు నిర్వహించిన సర్వేలుసైతం ఒక్కొక్కసారి ఒకపార్టీకి,ఒక్కొక్క అభ్యర్థికి ఆమోదం పలుకుతుందని చెప్పడం,ఒక్కెత్తైతే,క్షేత్రస్థాయిలో సైతం కొంతమంది పలు సమయాల లో ఎవరికి మద్దతునిస్తున్నారో తెలియకుండా ఒకింత ఆందోళనలకు గురిచేస్తున్నారనడంలో ఎలాంటి అవాస్తంలేదు. ఇదియేగాకుండా ప్రధాన రాజకీయ పార్టీలు ఒకరిపై మరొకరు చేసుకున్న ఆరోపణలు,ప్రతి ఆరోపణలు అందరూ తిలకించారు. చివరగా అన్ని అంశాలను పరిగణ లోకి తీసుకొని వాస్తవాలను చర్చించి నిక్కచ్చైన నాయకుడిని ఎన్నుకోవడానికి నిర్ణయం తీసుకోవా ల్సిన ఆవశ్యకత మిగిలి ఉన్నది.ఎలక్షన్ కమిషన్ విధించిన పరిమితుల మేరకు ఇక నిర్ణయం మన చేతిలోనే..!

# ఇక అంతా ఓటర్ల చేతుల్లోనే..!

ఆర్. రామ్మూర్తి MA

రామారెడ్డి నవంబర్ 26 (ప్రజా జ్యోతి) : నేను నాదేశ ప్రజలకు కత్తి చేతికి ఇవ్వలేదు. ఓటుహక్కు ఆయుధంగా ఇచ్చాను. పోరాడి రాజులవుతారో ..! అమ్ముకుని బానిసలవుతారో అది వారిచేతుల్లోనే ఉంది." అని ఏనాడో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెలవిచ్చారు. అలాగే "గుడ్లగూబ పగలు చూడలేదు... కాకి రాత్రి చూడలేదు.. ఓటును అమ్ముకునే ప్రజలు ప్రగతిని,ప్రజాస్వామ్యాన్ని చూడలేరని" అబ్దుల్ కలాం చెప్పారు."ఈ ఎన్నికలు తో ఎన్నిక కావడాన్ని ప్రజాస్వామ్య బద్ధంగా అంటారని అబ్రహాం లింకన్ ఏనాడో సెలవిచ్చారు. ".ప్రజాస్వామిక దేశమైన మనదేశంలో అన్నిరాష్ట్రాలు భారత రాజ్యాంగాన్ని అమలుపరుస్తూ, దానను సారంగా నడుసుకుంటూ జీవితాలను కొనసాగిస్తున్నారు. అందులో భాగాంగాన్నే మన దేశంలో కూడా వంశాను క్రమ పాలన నుంచి ప్రజాస్వామ్య పాలనకువచ్చామని అనుకుంటున్నాము.రాష్ట్ర అభివృద్ధి అనేది..అక్కడ వుండే పాలకులమీద ఆధారపడిఉన్నదన్నది అందరికీతెలిసిందే. పాలకులు ఎన్నికకాబడాలంటే అది ఓటరుచేతుల్లో ఉంటుంది.ఇదికూడా మీకు తెలిసిందే.అంటే ఒకమంచివ్యక్తిని ఎన్నుకోవాలంటే ఓటరుయొక్క పాత్ర ఏ మేరలో ఉంటుందో అవగతమవుతుంది. అలాంటి సమయంలో ఓటరు ఎంతో జాగ్రత్తగా వ్యవహరించి,మంచి వ్యక్తిని ఎన్నుకొని,మంచివ్యక్తిత్వం ఉన్నస్వభావం కలిగిన వ్యక్తిని అసెంబ్లీకి పంపడానికి పూనుకోవాలి.కానీ ఓటుహక్కును దుర్వినియోగ పరుచుకోవద్దు.ఓటుహక్కు అనేది భారతీయులకు భారతరాజ్యాంగం ఇచ్చిన గొప్ప ఆయుధం.కావున దానిని సమాజాభివృద్ధికై ఉపయోగించాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది.ఇక్కడ ఆశ్చర్యకర విషయం ఏమిటంటే గ్రామీణ సమాజాలల్లో వుండే ఓటర్లకు ప్రజాస్వామిక విధానంపట్ల సరైన అవగాహనలేక,తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు. అంటే ఒకకారణం ఉంటుంది. కానీ నగరాలలో ఎంతో అక్షరాస్యత కలిగిఉండి రాజ్యాంగంపట్ల, ప్రజాస్వామిక విధానంపట్ల, ఓటుయొక్క ప్రాధాన్యత గురించి అవగాహన ఉండి, వారే తమ ఓటుహక్కును వినియోగించుకోకుండా ,పాలకులను ఎన్నుకోకపోవడం దేనికి నిదర్శనమో అర్థంకాని పరిస్థితి.వివిధ రాజకీయ పార్టీలు తమ ప్రచారంలో భాగంగా ఒకరిపైమరొకరు విమర్శించుకుంటూ,ఒకరిపై మరొకరు చివాట్లు పెట్టుకుంటూ



అమలుకాని హామీలను ఇచ్చుకుంటూ, సినిమాడైలాగుల మేరలో పంచులు విసురుకుంటూ,పేద ప్రజలకు ఎన్నో వాగ్దానాలను ఇస్తారు. పలు నియోజకవర్గాలలో వివిధ రాజకీయ పార్టీలపక్షాన నాయకులు పోటీలో నిలబడితే, మరికొంతమంది స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేస్తున్నారు.ఇలాంటి సందర్భంలో ఒకమంచివ్యక్తిని ఎన్నుకోవడంలో ఓటరు యొక్క ప్రాధాన్యత ఎంతుందో తెలియకనే తెలుస్తుంది. ఈ సమయంలో ఓటరు మహాశయులు ఆలోచించి సక్రమమైన ప్రభుత్వాన్ని ఎన్నుకోకపోతే మరో ఐదేళ్ళు అభివృద్ధికి ఆమడదూరంలో భవితవ్యం ఉండక తప్పదు. ప్రస్తుతం తెలంగాణరాష్ట్రంలో 2025 లో ఎన్నికలు జరగబోతున్నాయి. ఇప్పటికే ఎన్నికలకమిషన్ జరగబోవు ఎన్నికలకు అన్నిరకాల ఏర్పాట్లను పూర్తిచేసి, విధినిర్వహణలో ఉన్న సిబ్బందితో పోస్టల్ బ్యాలెట్ కార్యక్రమాన్ని ముగించుకొని,ఎన్నికల ప్రక్రియను సజావుగా విజయవంతం చేయడానికి నిబంధనమైపోయింది.ఇక చివరిగా మిగిలింది రాష్ట్ర భవిష్యత్తును అభివృద్ధి దశలోకి తీసుకుపోయే నాయకులను ఎన్నుకునే ఓటర్ల చేతుల్లోనే మిగిలిఉన్నది. గత రెండుమూడు మాసాల నుండి రాష్ట్రంలోనే అన్ని రాజకీయ పార్టీలలో ఉన్న నాయకులు స్వంత తమపరిధిలో ప్రచారపర్వం కొనసాగించి, చివరి అంకంకోసం నిమగ్నమైపోయారు.ఈ ప్రచారాలలో ఎన్నో ఆసక్తికర విషయాలు,సంఘటనలు చోటుచేసుకోవడం ఒక్కెత్తైతే,వివిధ న్యూస్ చానల్స్ లలో నిర్వహించే చర్చకార్యక్రమాలలో రాజకీయ విశ్లేషకులు, మేధావులు, రాజకీయవేత్త లు ఇచ్చిన సమాచారం సైతం రాష్ట్రప్రజలను ఆలోచింపజేసిందనడంలో నిజంలేకపోలేదు.ఇంకా ఆసక్తికరమైన విషయం ఏమిటంటే పార్టీలో నిర్వహించిన సర్వేలు మినహాయిస్తే,వివిధ సంస్థలు నిర్వహించిన సర్వేలుసైతం ఒక్కొక్కసారి ఒకపార్టీకి,ఒక్కొక్క అభ్యర్థికి ఆమోదం పలుకుతుందని చెప్పడం,ఒక్కెత్తైతే,క్షేత్రస్థాయిలో సైతం కొంతమంది పలు సమయాలలో ఎవరికి మద్దతునిస్తున్నారో తెలియకుండా ఒకింత ఆందోళనలకు గురిచేస్తున్నారనడంలో ఎలాంటి అవాస్తం లేదు. ఇదియేగాకుండా ప్రధాన రాజకీయ పార్టీలు ఒకరిపైమరొకరు చేసుకున్న ఆరోపణలు,ప్రతి ఆరోపణలు అందరూ తిలకించారు. చివరగా అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని వాస్తవాలను చర్చించి నిక్కచ్చైన నాయకుడిని ఎన్నుకోవడానికి నిర్ణయం తీసుకోవాల్సిన ఆవశ్యకత మిగిలి ఉన్నది.ఎలక్షన్ కమిషన్ విధించిన పరిమితుల మేరకు ఇక నిర్ణయం మన చేతిలోనే..!

## నగరంలో నకిలీ ఐపీఎస్ హంగామా..
## జవాన్లుగా ఇద్దరు రిటైర్డ్ CRPF

హైదరాబాద్, నవంబర్ 26, ప్రజా జ్యోతి: హైదరాబాద్‌లోని ఫిల్మ్‌నగర్ పోలీసులు 'ఫేక్ ఆఫీసర్'ను పట్టుకున్నారు. ఇందుకు సంబంధిం చిన వివరాలను పోలీసులు మీడియా సమావేశంలో వెల్లడించారు. వారు చెప్పిన వివరాల ప్రకారం..నిందితుడి పేరు బత్తిని శశికాంత్ (39). ఇతను ఏపీలోని నందికొట్కూరు సమీపంలోని చంపాపేట గ్రామానికి చెందిన వాడు. 3డీ ఏనిమేషన్ కోర్సు నేర్చుకుని చిన్న కంపెనీ పెట్టుకున్నాడు. ఆ నైపుణ్యాన్నే వాడుకుని తన పేరుతోనే నకిలీ ఐడీ కార్డులు రూపొందించుకున్నాడు. అతను తనను తాను ఒక్కోసారి ఐఏఎస్‌గా, మరోసారి ఐపీఎస్‌గా, ఇంకోసారి ఎన్ఐఏ స్పెషల్ ఆఫీసర్‌గా చెప్పుకుని ప్రజల్ని మోసం చేస్తూ వచ్చాడు. ఇటీవల షేక్‌పేటలోని అపర్ణ ఔరా అపార్ట్‌మెంట్లో ఫ్లాట్ తీసుకుని అక్కడే ఉంటున్నాడు. తమిళనాడుకు చెందిన ఇద్దరు రిటైర్డ్ సీఆర్పీఎఫ్ జవాన్లు ప్రవీణ్, విమల్‌లను డబ్బులిచ్చి తన గన్‌మెన్లుగా నియమించుకున్నాడు. వీరితో కలిసి షేక్‌పేటలోని గోల్డ్ జిమ్‌కి వెళ్లి వర్కౌట్ చేసేవాడు. ఎవరైనా ఫోన్ చేస్తే "స్పెషల్ ఆపరేషన్‌కి వెళ్తున్నా" అంటూ హడావిడిగా బయలుదేరేవాడట. ఇదే జిమ్ యజమాని అలీ హసన్‌ను లక్ష్యంగా చేసుకున్నాడు. తాను టీఎస్ఐఐసీలో డిప్యూటీ డైరెక్టర్‌ని, ఇండస్ట్రీల కోసం భూములు కేటాయించే స్పెషల్ ఐఏఎస్ అధికారినని చెప్పి నమ్మించాడు. నకిలీ అలాట్‌మెంట్ లెటర్ చూపించి అలీ హసన్ దగ్గర రూ.10.50 లక్షలు, మరో సభ్యుడి దగ్గర రూ.10 లక్షలు కాజేశాడు. అయితే ఆ భూమి తన పేరు మీద రిజిస్టర్ కాకపోవడంతో అలీ హసన్‌కి అనుమానం వచ్చింది. విచారించి ఫిల్మ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు శశికాంత్‌ను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. సోదాల్లో రెండు మొబైల్ ఫోన్లు, ఆరు సిమ్ కార్డులు, రెండు వాకీటాకీలు, పలు నకిలీ ఐడీ కార్డులు స్వాధీనం చేసుకున్నారు. గన్‌మెన్లుగా వ్యవహరించిన ఇద్దరు రిటైర్డ్ CRPF జవాన్లను కూడా త్వరలో అరెస్టు చేస్తామని పశ్చిమ మండలం డీసీపీ శ్రీనివాస్ తెలిపారు.



## మా వినతి పరిగణలోకి రాదా సార్?

కమ్మర్ పల్లి, నవంబర్ 26, ప్రజా జ్యోతి: కమ్మర్పల్లి మండలంలోని అమీర్ నగర్ గ్రామ పంచాయతీకి ఇప్పటివరకు ఒక్కసారి కూడా సర్పంచ్ స్థానానికి ఎస్సీ రిజర్వేషన్ రాలేదని ఇదే సంవత్సరం జనవరి 24వ తేదీన నిజామాబాద్ జిల్లా కలెక్టర్ జిల్లా పంచాయతీరాజ్ శాఖ కార్యాలయంలో అమీర్ నగర్ గ్రామానికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ కావాలని వినతి పత్రం అందజేశారు. ఆ వినతి పత్రం విషయం ఏమైందని ఈరోజు వెళ్లి అడగగా దానిపై అసలు చర్చించనట్టు, అసలు విచారణని చేపట్టనట్టు తెలిసింది. జనవరి లో ఇచ్చిన వినతిని ఇప్పటివరకు జిల్లా పంచాయతీ అధికారి ఎటువంటి విచారణ జరుపక పోగా,విధులు నిర్లక్ష్యంగా వ్యవహరించినట్టు స్పష్టంగా కనబడుతుంది.అధికారుల ఇంత కాలయాపన జరగబట్టే జరగాల్సిన నష్టం జరుగుతూనే ఉంది. సామాన్యులు అణగారి నా ప్రజలు ఉన్నతాధికారులకు తమ సమస్యల పట్ల వినతి పత్రాలు అందజేస్తే ప్రజలకు సేవలు అందించాల్సిన అధికారులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అని అమీర్ నగర్ ఎస్సీ లు వాపోయారు.అయ్యా పంచాయతీ రాజ్ వ్యవస్థ పుట్టిన నుండి మా గ్రామ ఎస్సీలు కేవలం అసలు మాకు పాలకులుగా మారే అవకాశం ఈ పంచాయతీరాజ్ చట్టంలో మా గ్రామ ఎస్సి లకు రిజర్వేషన్ కల్పించబడలేదా.? ఏ ప్రాతిపదికన రిజర్వేషన్లు ఖరారు చేస్తున్నారో తెలియదు, ఇంతకముందు రెండుసార్లు బీసీ రిజర్వేషన్ ఇప్పుడు కూడా మళ్ళీ బీసీ,అంతకుముందు ఓసి రిజర్వేషన్ వచ్చింది,ఒకసారి ఎస్టీ రిజర్వేషన్ కానీ మా ఎస్సీల రిజర్వేషన్ స్థానం ఎందుకు



# పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లపై కీలక సూచనలు

* **అధికారుల అవగాహన సమావేశం**

నిజాంబాద్ రూరల్: నవంబర్, 26 (ప్రజా జ్యోతి) : నిజామాబాద్ రూరల్‌లోని సిరికొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన అవగాహన సమావేశంలో పంచాయతీ ఎన్నికల సేవలలో కీలక బాధ్యతలు వహించే సెక్రటరీలకు అధికారులు ముఖ్యమైన మార్గదర్శకాలు ఇచ్చారు. ఎంపీడీవో కేఆర్ మనోహర్ రెడ్డి, తహసిల్దార్ ఆర్. రవీందర్ రావు, ఎస్సై జె. రామకృష్ణ పాల్గొని ఎన్నికల నిర్వహణలో పాటించాల్సిన నిబంధనలు, జాగ్రత్తలు, కోడ్ ఆఫ్ కండక్ట్‌పై పూర్తిగా వివరించారు. ఎంపీడీవో మనోహర్ రెడ్డి మాట్లాడుతూ "ఎన్నికలుపూర్తయ్యేంతవరకు ఎవరికీ ఎలాంటి సెలవులు ఉండవు. రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు, పోస్టర్లు, గోడ రాతలు పూర్తిగా తొలగించాలి. ఎలక్షన్ హాల్లో ఏ వస్తువులు అనుమతించాలి, ఏవి అనుమతించకూడదో ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలి," అని స్పష్టం చేశారు. తహసిల్దార్ రవీందర్ రావు మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్లలో ఎలక్షన్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా కరెంటు సౌకర్యం, ఫ్యాన్లు, టాయిలెట్‌లో నీటి సదుపాయం తప్పనిసరిగా సిద్ధంగా ఉండాలని తెలిపారు. సిబ్బంది పనిని సాఫీగా నిర్వహించేందుకు ప్రాథమిక వసతులు అత్యంత ముఖ్యమని సూచించారు. ఎస్సై జె. రామకృష్ణ మాట్లాడుతూ "నామినేషన్ వేయడానికి వచ్చే అభ్యర్థులు తమ వాహనాలను కనీసం 200 మీటర్ల దూరంలో ఆపాలి. 100 మీటర్ల దూరం నుంచి అభ్యర్థిని బలపరిచే వ్యక్తి అభ్యర్థి మాత్రమే రావాలి. చట్టాల్ని ఉల్లంఘిస్తే కఠినంగా వ్యవహరిస్తాం," అని హెచ్చరించారు. అధికారులు పేర్కొన్న మార్గదర్శకాలు రాబోయే ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేలా చేయడమే లక్ష్యమని తెలిపారు. సమావేశంలో పాల్గొన్న సిబ్బంది, గ్రామ సెక్రటరీలు ఎన్నికల నిర్వహణలో తాము చేపట్టాల్సిన బాధ్యతలను స్పష్టంగా అర్థం చేసుకున్నారు.

# తెలంగాణ విశ్వవిద్యాలయ హెల్త్ సెంటర్ ఇన్చార్జిగా డా " గోపిరాజు నియమకం





నిజాంబాద్ రూరల్: నవంబర్, 26 (ప్రజా జ్యోతి) : తెలంగాణ విశ్వ విద్యాలయంలో ఫార్మ సూయూటికల్ కెమిస్ట్రీ విభాగం డా" గోపిరాజు అసిస్టెంట్ ప్రొఫెసర్(కాంట్రాక్ట్) ను తెలంగాణ వర్సిటీ హెల్త్ సెంటర్ ఇన్చార్జిగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి.యాదగిరిరావు ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ప్రో ఎం యాదగిరి నియామకపు ఉత్తర్వులు అందించారు. ఫార్మా రంగంలో విస్తృతమైన అనుభవం, అవగాహన కలిగిన డాక్టర్ గోపిరాజు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు ఆరోగ్యపరమైన సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. తన పై నమ్మకంతో ఈ పదవి బాధ్యతలు అప్పజెప్పినందుకు వైస్ ఛాన్సలర్ మరియు రిజిస్ట్రార్ గార్ల కు తోటి అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలియజేసారు.

# ఘనంగా జాతీయ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



మోర్తాడ్ నవంబర్ 26ప్రజా జ్యోతి మండల కేంద్రం ఏర్గట్లతో పాటు మండలంలోని తడపాకల్ జడ్పి ఉన్నత పాఠశాలలో జాతీయ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఎంతోమంది వీరుల త్యాగఫలంగా స్వాతంత్రం లభించగా దేశాన్ని సరైన దిశలో తీసుకెళ్లేందుకు రాజ్యాంగ పరిషత్ ను డా రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటుచేశారని రాజ్యాంగం ను రాజ్యాంగ రచన కమిటీ అధ్యకుడైన డా.బి.ఆర్.అంబేద్కర్ ఆధ్వర్యంలో రాజ్యాంగం రూపకల్పన జరిగిందని, ఈ రాజ్యాంగం దేశం మొత్తం పరిపాలన వ్యవస్థను ముందుకు నడిపేందుకు తోడ్పడుతుందని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కొమరగిరి కృష్ణాచారి జావిద్ పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం భారతదేశానికి ఉందని ఇది డా. బి. ఆర్ అంబేద్కర్ సాధ్యమైందాని గుర్తు చేశారు. 1949 నవంబర్ 26న భారత అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ఆమోదించారని, ఈ రోజు నీ పురస్కరించుకొని 2015 నుంచి రాజ్యాంగ దినోత్సవం నిర్వహించుకుంటున్నామని వివరించారు. సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా భారత్ను రాజ్యాంగంలో నిర్వచించారని 8 దశాబ్దాలుగా భారతదేశం ఐక్యంగా సుస్థిరంగా ముందుకు వెళుతుందనేందుకు రాజ్యాంగంలోనే ఉన్నత ఆశయాలే కారణమని హెచ్ఎం వివరించారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలకు చెందిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ట్వింకిల్ కుమార్ గంగా మోహన్ స్కూల్లో వివిధ పోటీలను నిర్వహించారు. డ్రాయింగ్ కాంపిటీషన్లో 40 మంది విద్యార్థులకు పైగా పాల్గొని రాజ్యాంగ పీఠికను దాని ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. వ్యాసరచన క్విజ్ డ్రాయింగ్ కాంపిటీషన్ స్పీచ్ సాంగ్స్ వంటి వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ ప్రసాద్ ఆనంద్ దేవగౌడ్ మునీరుద్దిన్ ప్రసాద్ రాజశేఖర్ సమిత ఎస్ శ్రీనివాస్ రాజేందర్ జ్యోతిరిషికా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రామ నామ స్వరనతో మారుమోగిన రావుట్ల గ్రామం



నిజామాబాదు రూరల్, నవంబర్, 26( ప్రజా జ్యోతి) : సిరికొండ మండలం రావుట్ల గ్రామం బుధవారం భక్తిజలధిలో మునిగిపోయింది. కొద్ది రోజుల క్రితం కురిసిన అకాల భారీ వర్షాలతో గ్రామ శివారులోని మట్టిలో దాగి ఉన్న శ్రీ సీతారామలక్ష్మణుల ప్రాచీన విగ్రహాలు అద్భుతంగా వెలిసిన ఘటన గ్రామమంతా చర్చనీయాంశమైంది. ఈ వార్త చెవిన పడిన క్షణం నుంచే గ్రామస్తుల్లో భక్తి భావం ఉరకలెత్తింది.బుధవారం ఉదయం నుంచే మహిళలు పెద్ద సంఖ్యలో ఒకేచోట చేరి, మంగళ హారతులతో "జై శ్రీ రామ... జై జానకి రామలక్ష్మణ" రామ నామ స్వరనతో మార్మోగిన రావుట్ల గ్రామం నినాదాలతో విగ్రహాలు వెలసిన స్థలాన్ని మారుమోగించారు. గ్రామంలోని వృద్ధులు, యువకులు, పిల్లలు—అందరి ముఖాల్లోనూ ఆశ్చర్యం, ఆనందం, విశ్వాసం స్పష్టంగా కనిపించింది. తర్వత గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి, సీతారామలక్ష్మణాల ఆలయ నిర్మాణానికి శుభారంభంగా భూమిపూజ చేశారు. అటు పూజారి మంత్రోచ్చారణలతో, ఇటు మహిళల హారతుల జ్యోతితో ఆ ప్రదేశం దేవాలయ వాతావరణంతో కళకళలాడింది. పెద్ద ఎత్తున తరలివచ్చిన గ్రామస్తులు, భక్తులు ఈ ఘటనను గ్రామానికి దివ్య సంకేతంగా భావిస్తూ, "సీతారామలక్ష్మణుల కటాక్షం మా ఇంటి మీద, మా ఊరిమీద ఉండాలి... గ్రామం అభివృద్ధి చెందాలి" అని ప్రార్థనలు చేశారు.గ్రామస్తుల విశ్వాసాన్ని రెట్టింపు చేస్తూ, రావుట్ల గ్రామం ఆధ్యాత్మిక కాంతితో నిండిపోయింది.

# జానకంపేట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో బహిరంగ వేలం

బోధన్ నవంబర్ 26 (ప్రజాజ్యోతి) : ఎడపల్లి మండలంలోని జానకంపేట గ్రామంలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో వచ్చే రెండు సంవత్సరాలపాటు పూజా సామగ్రి, కొబ్బరికాయలు, నవధాన్యాలు, లడ్డు-పులిహోర ప్రమాణాల విక్రయ హక్కుల కోసం బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి గింజపల్లి వేణు వెల్లడించారు. వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ నెల 28 వ తేదీ శుక్రవారం ఉదయం 11 గంటలకు దేవాలయ ప్రాంగణంలో బహిరంగ వేలం జరగనుందని వేలంలో పాల్గొనదలచిన వ్యాపారులు 5000 రూపాయల డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ వేలం హక్కులు 0102 2026 నుండి 31012028 వరకు అమల్లో ఉంటాయన్నారు. రెండు సంవత్సరాల కాలంలో జరిగే జాతర బ్రహ్మోత్సవాల నాలుగు రోజుల పాటు, అలాగే శనివారం అష్టమి, అమావాస్య రోజుల్లో వ్యాపారస్తులకు వ్యాపారం చేయుటకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. ఆసక్తి ఉన్నవారు బహిరంగ వేలం లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.




## మద్యం తాగి వాహనాలు నడిపితే జరిమానాతో పాటు జైలు శిక్ష




నిజామాబాద్ రూరల్, నవంబర్, 26(ప్రజా జ్యోతి) : మద్యం మత్తులో వాహనము నడిపిన వారిపై మోటర్ వెహికల్ సవరణ చట్టం 2019 ప్రకారము శిక్షలు విధింపబడతాయని పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య తెలిపారు ఈ దిగువ సూచించిన ప్రకారం మోటర్ వెహికల్ యాక్ట్ 1988 ప్రకారం సెక్షన్ 185 క్రింద డ్రంకెన్ డ్రైవ్లో పట్టుబడిన వారు శిక్షర్హులు మొదటి సారి డ్రంకెన్ డ్రైవ్ లో పట్టు బడినట్లయితే 2,000/ రూపాయలు లేదా 6 నెలల వరకు జైలు లేదా జరిమానాతో పాటు జైలు శిక్ష ,మొదటి సారి పట్టు బడిన తరువాత 3 సంవత్సరాల వ్యవధిలో మళ్ళీ పట్టు బడినట్లయితే 3,000/ జరిమానా లేదా 6 నెలల జైలు లేదా జరిమానాతో పాటు జైలుఇక నుండి మోటర్ వెహికల్ అమెండ్మెంట్ యాక్ట్ 2019 ప్రకారం డ్రంకెన్ డ్రైవ్లో పట్టు బడిన వారికి కోర్ట్ లో మొదటి సారి పట్టుబడిన వారికి 10,000/ రూపాయలు జరిమానా లేదా 6 నెలల వరకు జైలు శిక్ష లేదా జరిమానాతో పాటు జైలు శిక్ష రెండు విందించబడును డ్రంకెన్ డ్రైవ్లో రెండో సారి పట్టు బడిన వారికి 15,000/ రూపాయల జరిమానా లేదా 6 నెలల జైలు లేదా జరిమానాతో పాటు జైలు శిక్ష విధించబడునుఇతర

*** తీసుకోవలసిన చట్టపరమైన చర్యలు**

డ్రైవింగ్ లైసెన్స్ రద్దు లేదా సస్పెండ్ చేయవచ్చు. తాగి రోడ్ ప్రమాదం చేసి ఎదుటి వారు మరణిస్తే ఐపిసి సెక్షన్ 105 బి ఎన్ ఎస్ ( 304 II) కింద కేసు నమోదు చేయబడును ఇట్టి సెక్షన్ ప్రకారం 10 సంవత్సరాలు వరకు జైలు లేదా జరిమానా లేదా జరిమానాతో పాటు జైలు శిక్ష తాగి నడిపి ప్రమాదం చేసి ఎదుటివారు గాయలకు గురైతే సెకండ్ 110 బి ఎన్ ఎస్ (308 ఐపీసీ) కింద కేసు నమోదు చేయబడును ఇట్టి సెక్షన్ ప్రకారం 7 సంవత్సరాల వరకు జైలు లేదా జరిమానా లేదా జైలు శిక్ష తో పాటు జరిమానా కూడా విందించబడును పోలీస్ బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించవచ్చు, పరీక్ష నిరాకరించినా కూడా అదే సెక్షన్ కింద శిక్షించవచ్చు. కావున ప్రతి వాహనాదారుడు రోడ్డు భద్రత నియమాలు తూచా తప్పకుండా పాటించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య హెచ్చరించారు.

## లాబ్ టెక్నీషియన్స్ కౌన్సిలింగ్ వాయిదాపై అభ్యర్థుల ఆందోళన

*** కౌన్సిలింగ్, ఆర్డర్ కాపీలను వెంటనే ఇవ్వాలని విజ్ఞప్తి.**




బోధన్, నవంబర్ 26 (ప్రజాజ్యోతి) : లాబ్ టెక్నీషియన్ గ్రేడ్-2 పోస్టులకు సంబంధించి కౌన్సిలింగ్ మరియు ఆర్డర్ కాపీలు ఇవ్వడంలో పదేపదే ఆలస్యం అవుతుండటంపై అభ్యర్థులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నవంబర్ 24 అర్ధరాత్రి అధికారిక వెబ్సైట్లో "కౌన్సిలింగ్ మరియు ఆర్డర్ కాపీలు నవంబర్ 26 నుంచి ప్రారంభం" అని ప్రకటన విడుదల చేసినా, నవంబర్ 25 అర్ధరాత్రి స్థానిక ఎన్నికల కారణంగా కౌన్సిలింగ్ వాయిదా వేసినట్లు మరో ప్రకటన ఉంచడంతో అభ్యర్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల కోడ్ అమలులోకి రాకముందే నోటిఫికేషన్ విడుదల చేసినందున ఈ కోడ్ కౌన్సిలింగ్కు అడ్డంకికాదని అభ్యర్థులు స్పష్టం చేస్తున్నారు. దూర ప్రాంతాల నుంచి ముందుగానే హైదరాబాద్కు వచ్చిన తమకు ఇది పెద్ద ఇబ్బంది, ఆర్థిక భారమైందని వారు పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఎన్నికల కోడ్ పేరుతో మూడు సార్లు కౌన్సిలింగ్ వాయిదా పడిందని అభ్యర్థులు తెలిపారు. రెండు సంవత్సరాలుగా నోటిఫికేషన్ వచ్చినప్పటికీ నియామక ప్రక్రియ పూర్తికాకపోవడంతో తమ భవిష్యత్తు అనిశ్చితిలో పడిపోయిందని లాబ్ టెక్నీషియన్ గ్రేడ్-2 అభ్యర్థులు వాపోయారు. అభ్యర్థులు గౌరవ తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ దామోదర రాజనర్సింహ, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లు వెంటనే జోక్యం చేసుకొని సంబంధిత అధికారులను ఆదేశించి, ఈ ప్రజా ప్రభుత్వంలో తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## కాంగ్రెస్ నాయకుని కుటుంబాన్ని పరామర్శించిన డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి



నిజామాబాదు రూరల్: నవంబర్, 26 (ప్రజా జ్యోతి) : సిరికొండ మండలం ముషీర్ నగర్ గ్రామంలో విషదఛాయ నెలకొంది. గ్రామానికి చెందిన మాలవత్ మోజీరామ్ వారి తల్లి ఇటీవల పరమపదించిన విషయాన్ని తెలుసుకున్న జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి బుధవారం వారి ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. వెనువెంటనే మిత్రులు, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు కూడగడ్డడంతో మాలవత్ కుటుంబం వద్ద ఆ ప్రదేశం కొద్ది సేపు రాజకీయ - సామాజిక ప్రముఖులతో నిండిపోయింది. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ భాస్కర్ రెడ్డి, "ఇలాంటి సమయంలో ప్రతి కుటుంబానికి తోడుగా నిలబడడం మన బాధ్యత. పార్టీ తరఫున ఎప్పుడైనా సహాయం అందుబాటులో ఉంటుంది" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ సంపత్ రెడ్డి, మాజీ సర్పంచ్ బాల్ సింగ్, జే. భాస్కర్, మోహన్, గురజాల నరేష్, గజన్ లాల్, ఫిఫావత్ జగన్, ఓమ్లా తిరుపతి, బాపూరావు తదితరులు కూడా పాల్గొని మాలవత్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.గ్రామస్తులు, నాయకులు కలిసి సానుభూతి తెలపడంతో మాలవత్ కుటుంబం భావోద్వేగానికి లోనైంది.

## అధికారుల నిర్లక్ష్యంతో వినతి పత్రం పనికిరాని పత్రంగా మారింది

బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి నవంబర్ 26 : నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్పల్లి మండలంలోని అమీర్ నగర్ గ్రామ పంచాయతీకి ఇప్పటివరకు ఒక్కసారి కూడా సర్పంచ్ స్థానానికి ఎస్సీ రిజర్వేషన్ రాలేదని ఇదే సంవత్సరం జనవరి 24వ తేదీన నిజామాబాద్ జిల్లా కలెక్టర్ జిల్లా పంచాయతీరాజ్ శాఖ కార్యాలయంలో అమీర్ నగర్ గ్రామానికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ కావాలని వినతి పత్రం అందజేశారు. ఆ వినతి పత్రం విషయం ఏమైందని ఈరోజు వెళ్లి అడగగా



దానిపై అసలు చర్చించనట్టు, అసలు విచారణని చేపట్టనట్టు తెలిసింది. జనవరి లో ఇచ్చిన వినతిని ఇప్పటివరకు జిల్లా పంచాయతీ అధికారి గారు ఎటువంటి విచారణ జరుపక పోగా,విధులు నిర్లక్ష్యంగా వ్యవహరించినట్టు స్పష్టంగా కనబడుతుంది. అధికారుల ఇంత కాలయాపన జరగబట్టే జరగాల్సిన నష్టం జరుగుతూనే ఉంది. సామాన్యులు అణగారి నా ప్రజలు ఉన్నతాధికారులకు తమ సమస్యల పట్ల వినతి పత్రాలు అందజేస్తే ప్రజలకు సేవలు అందించాల్సిన అధికారులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అని అమీర్ నగర్ ఎస్సీ లు వాపోయారు.అయ్యా పంచాయతీ రాజ్ వ్యవస్థ పుట్టిన నుండి మా గ్రామ ఎస్సీలు కేవలం అసలు మాకు పాలకులుగా మారే అవకాశం ఈ పంచాయతీరాజ్ చట్టంలో మా గ్రామ ఎస్సి లకు రిజర్వేషన్ కల్పించబడలేదా.? ఏ ప్రాతిపదికన రిజర్వేషన్లు ఖరారు చేస్తున్నారో తెలియదు, ఇంతకముందు రెండుసార్లు బీసీ రిజర్వేషన్ ఇప్పుడు కూడా మళ్ళీ బీసీ,అంతకుముందు ఓసి రిజర్వేషన్ వచ్చింది,ఒకసారి ఎస్టీ రిజర్వేషన్ కానీ మా ఎస్సీల రిజర్వేషన్ స్థానం ఎందుకు రావడం లేదు.